# ఇందుకూరుపేటలో చెకుముకి విజ్ఞానోత్సవం సందడి..





* దామనపల్లి బాలికలు మండల విజ్ఞాన యోధులుగా అవతారం...
* విజేతలకు బహుమతులు- పాల్గొన్న విద్యార్థికి సర్టిఫికెట్లు పంపిణీ...

**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్04:**దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి విజ్ఞాన సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎం.త్రిమూర్తులు మరియు జెడ్పీహెచ్ఎస్ ఇందుకూరుపేట ప్రధానోపాధ్యాయులు ముత్యాలరావు ప్రారంభించారు.మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలలకు చెకుముకి విజ్ఞాన పరీక్షలు నిర్వహించగా, దామనపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు.అదే విధంగా,విజ్ఞాన పరీక్షలో పాల్గొన్న అన్ని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.దేవీపట్నం గ్రామ సర్పంచ్ కుంజం రాజమణి,పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు కె.కె.ఎస్.జనక్ విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ అధ్యక్షులు కె. శ్రీనివాస్ దొర,ప్రధాన కార్యదర్శి కె.చిన్ని బాబు,మహిళా కార్యదర్శి కె.సీతరత్నం,అలాగే మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న కుశాల్



**అమలాపురంరూరల్, పెన్ పవర్, నవంబర్04:** కాట్రేనికోన గ్రామానికి చెందిన విద్యార్థి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ కామనగరువు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మూడో తరగతి చదువుతున్నాడు. కుశాల్ ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ చిన్నారి 195 దేశాల పేర్లు వాటి రాజధానుల పేర్లు కేవలం 2 నిమిషాల 59 సెకన్ల 11 మిల్లి సెకన్ల కాలవ్యవధిలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకుని సర్టిఫికెట్ అందుకున్నాడు. కలెక్టరేట్ లో మంగళవారం కలెక్టర్ మహేష్ కుమార్ విద్యార్థి కుశాల్ తో పాటు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులను అభినందించి అవార్డునుబహుకరించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖఅధికారి షేక్ సలీం భాషా,స్కూల్ డైరెక్టర్ నంద్యాల మను విహార్, పాఠశాల కోఆర్డినేటర్ వర్ధిని,జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు...

## కాపు కార్తీక వనసమారాధన కర పత్రిక ఆవిష్కరణ



**అమలాపురం రూరల్, పెన్ పవర్, నవంబర్ 04:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో కాపు నాయకులు,రాష్ట్ర తెలగా అభ్యుదయ సంఘం (రి) అమలాపురం అధ్యక్షులు మెట్ల రమణబాబు కార్తీక వన సమారాధన కర పత్రికలను మంగళవారం ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి,మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్,పట్టణ టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు,శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సాయి,ది.ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు...

# నగరంలో రూ. 11కోట్లతో జంక్షన్లు, బి టి రోడ్లు నిర్మాణం

పాట్ హెూల్ ఫ్రీ సిటీ ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 4:**నగరంలో కీలకమైన జంక్షన్లు, బిటి రోడ్ల అభివృద్ధికి రూ.11కోట్ల రూపాయలతో ఈనెలాఖరు నాటికి టెండర్లు పిలిచి నిర్మాణం చేపడతామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. పనులు అకాల వర్షాలు, తుపానుల కారణంగా జాప్యం ఏర్పడిందన్నారు. స్థానిక కంబాల చెరువు , ఇన్కమ్ టాక్స్ ఆఫీసు వద్ద మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పాట్ హెూల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని కూటమి నాయ కులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, నగరంలో సుమారు 507 పాట్ హెూల్స్ ఉన్నాయని, బాగా దెబ్బతిన్న 79 పూర్తి చేశామన్నారు. ఇంకా 428 చేయాల్సి ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఎన్ క్యాప్ నిధి ద్వారా నగరంలో జంక్షన్లు, రోడ్ల అభివృద్ధి చేయాలని, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్, ఇతర అధికారులతో చేసిన సమీక్షలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ. 95 లక్షలతో 12వ వార్డు సోమాలమ్మ టెంపుల్ రోడ్డు, రూ. కోటి 95 లక్షలతో విఎల్ పురం నుంచి జాతీయ రహదారి మీదుగా మోరంపూడి కనెక్ట్ చేసే రోడ్డు, రూ. కోటి 80 లక్షలతో బైబిల్ ప్లేస్ నుంచి ఆర్ట్స్ కాలేజీ మీదుగా వెళ్ళడానికి 2, 3, 4, 8 వార్డుల కు సంబంధించిన బీటీ రోడ్డులు, 49 వార్డు పరిధిలో రూ.46 లక్షలతో సిటీఆర్ ఐ జంక్షన్ నుంచి క్వారీ మార్కెట్ జంక్షన్ దాకా బిటి రోడ్డు, రూ. 90 లక్షలతో 8వార్డు దానవాయిపేట డొమినోస్ నుంచి బైపాస్ రోడ్డు కనెక్టివిటీ బిటి రోడ్డు వేయబోతున్నట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. జంక్షన్స్ అభివృద్ధి పనులు మొదలు పెట్టామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ. 70 లక్షలతో రామాలయం జంక్షన్ , విఎల్ పురం జంక్షన్, రూ . 98 లక్షలతో 11వ వార్డు కె ఎల్ ఎం షాపింగ్ మాల్ తూర్పు వైపు రాజా స్ట్రీట్ నుంచి తిలక్ రోడ్డు వరకు, రూ. 90లక్షలతో 9వ వార్డు జె ఎన్ రోడ్డు, రూ. 80లక్షలతో 10వ వార్డు గాదాలమ్మ రోడ్డు , రూ 83లక్షలతో 9వ వార్డు తారకరామా నగర్ రోడ్డు , రూ 26 లక్షలతో నారాయణపురం నుంచి అవరోడ్డు నవంబరు చివరినాటికి టెండర్లు పిలుస్తారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ మేజర్ కనెక్టింగ్ రోడ్లు రూ. 11కోట్లతో వేయడంతో పాటు, వర్షాల వలన పాడైన రోడ్ల గుంతలు పూడ్చే పనులు కూడా చేపడతామన్నారు. అవసరమైన చోట చిన్న డివైడర్లు పెడతామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# నేటి ఆంగ్ల వైద్యంలో అన్నింటా నకిలీలతో కార్పొరేట్ ఆసుపత్రుల వంచన

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆరోపణలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 4**
ప్రాణాలకు గ్యారెంటీ లేని , నాణ్యత లేని వైద్యానికి లక్షలు వసూలు చేస్తు పేదలను ఆర్థికంగా దోచుకుంటున్న ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రుల యాజమానుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ( అర్పిసి ) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విమర్శించారు. అర్పిసి సీనియర్ నాయకుడు పెండ్యాల కామరాజు అధ్యక్షతన ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి సమావేశం జరిగింది. అనంతరం మేడా మీడియా సమావే శంలో మాట్లాడుతూ, ఆంగ్ల వైద్యంలో జరిగే నకిలీ వైద్యం, వైద్యులు, నకిలీ టెస్టులు, నాణ్యత లేని మందుల వినియోగం వంటి పలు అంశాలపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. కొత్త, కొత్త రోగాలు ఎందుకు వస్తున్నాయో కారణాలు నేటి వైద్యులకు తెలియ దన్నారు. రోగుల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారా, కాపాడుతున్నారా అనే వాస్తవాన్ని తెలియపరిచే వైద్యులు లేరని పేర్కొన్నారు. చిన్న ,చిన్న అనా రోగ్య సమస్యలకు సైతం అవసరం లేని ఖరీదైన పరీక్షలు, స్కానింగ్ లు చేసి, చివరకు ఇచ్చే మందులు కూడా రోగాన్ని తగ్గిస్తుందన్న గ్యారెంటీ లేదని మండి పడ్డారు. రోగుల శరీరంలో వుండే సహజమైన రోగ నిరోధక శక్తిని నిర్వీర్యం చేస్తున్నారని, కొత్త రోగాలకు దారి తీస్తున్నాయని, మందుల తయారిలోనే లోపాలు వున్నాయానే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆంగ్ల వైద్యం వైపు వెళ్లి కార్పొరేట్ , ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తే రోగుల సమస్యలు మరింతగా పెరుగు తున్నాయని, ఆర్థికంగాను నష్టపోతున్నారన్నారు. ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం వచ్చిన వైద్యులు లేరని, రోగులను రోజుల తరబడి ఫ్లూయిడ్స్ ఇచ్చి లక్షల రూపాయల మేర దోచేస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ , కార్పొరేట్ వైద్యం స్వయకృతపరాదంగా రోగులు స్మశానానికి మార్గం సిద్ధం చేసుకుంటు న్నారని ఆయన ఎద్దేవా చేసారు.

ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేసే వైద్యానికి ప్రామాణికత ఉండటం లేదని , రోగులకు గాని, వారి కుటుంబ సభ్యులకు గాని అర్థం కావటం లేదన్నారు. జలుబు దగ్గర నుండి ప్రమాదకర రోగాల వరకు టెస్టులు, స్కానింగ్ లు లేకుండా వైద్యం చేయలేని వైద్యులు రోగులకు శాపం గా మారుతున్నారని విమర్శించారు. రోగ నిర్దారణకు జరిపే పరీక్షల్లో తుప్పులు జరుగుతున్నా రోగులకి నిజం తెలియనీయటం లేదని ఆరోపించారు. నగరం లో అనేక ఆసుపత్రులు , ల్యాబ్ రేటరీలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నా , అర్హత లేని సిబ్బంది ఉన్నా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం అవినీతి మత్తులో పడి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రామాణికత లేని మందుల కంపెనీలను పాలకులు ప్రోత్సహిస్తున్నారని, నాణ్యత లేని మందుల విక్రయాలతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు. పై ఆసుపత్రుల్లో జరిపే శస్త్ర చికిత్సల్లో అనేకం అవసరం లేకుండానే చేస్తున్నట్టుగా పలు సర్వేలు చెబుతున్నాయని అన్నారు.ప్రధానంగా గుండె , కాలేయం, మెదడు, కిడ్నీ, ఊబకాయం, మోకాలు గుజ్జు , నేత్ర సమస్యలు కొన్ని రకాల మందుల వాడకం మూలంగానే వస్తున్నాయిని,

రోగులు అనుభవిస్తున్న ఆనారోగ్య పరిస్థితులే నిదర్శనమన్నారు. ఖరీదైన ప్రచారాల ద్వారా మనిషిని ఆంగ్ల వైద్యనికి బానిసగా మార్చేస్తున్నారని, ఇది రోగాలను శాశ్వతంగా తగ్గనీయదని, పెరగనీయదని పేర్కొన్నారు. కార్పొరేట్ వైద్యనికి ముడి సరుకుగా రోగులను మార్చుకుంటారని, ప్రాణాల్ని కాపాడే సమర్థ వైద్యులు నేడు లేరన్నారు.

ఆంగ్ల వైద్యంలో ఒక తరహా శాస్త్రీయ కుట్రతో కార్పొరేట్ శక్తుల ప్రమేయంతో
వినియోగించే మందులతోనే ఇమ్యూనిటీ వ్యాధులు పెరగటానికి కారణాలని కొన్ని పరిశోదనలు చెబు తున్నప్పటికి, పాలకులు పట్టించు కోవడం లేదని శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు. ఈ సమావేశంలో అర్పిసి డి వి రమణ మూర్తి, సిమ్మా దుర్గారావు దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్, వల్లి శ్రీనివాస రావు, కారుమూరి యుగంధర్ , బసా సోనియా , యర్రా బాల మురళీకృష్ణ , సుంకర వెంకట భాస్కర రంగారావు, , చల్లా శివ , దుర్గా ప్రసాద్ , మాసా అప్పాయమ్మ , నాగూరు అన్నపూర్ణ , కందివలస రమణ, , ఏ బాబీ, నాగూరు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల పరిధిలో శానిటేషన్ ఫాగ్గింగ్ తప్పనిసరి





**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 4 :** మండలంలో పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్,ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని ఎంపీడీవో కే బాపన్న దొర ఆదేశించారు.

మండల పరిషత్ ఆఫీసులో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి కచ్చితంగా విధులకు హాజరై పంచాయితీలో ఉన్న అంగన్వాడీ, పాఠశాలు, హాస్టల్స్ ను విజిట్ చేసి శానిటేషన్, ఫాగ్గింగ్ నిర్వహించాలని ఆదేశించడం అయిందన్నారు. సచివాలయం పరిధిలో సిబ్బంది సర్వేలు అన్నీ నిర్ణీత కాలంలో పూర్తి చేయించాలన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శులను గుర్తించాలన్నారు. బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకొని అన్ని గ్రామాలలో ఈ నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. హౌస్ టాక్స్ వసూలు చేసి వెంటనే ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేయాలన్నారు. ప్రతి స్కూలు హాస్టల్స్ లో మంచినీటి టెస్ట్ లు చేయించవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# చేబ్రోలులో ఉచిత వైద్య శిబిరం - వెన్నుముక సమస్యలపై అవగాహన



**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్ 4 :** ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం వేద హాస్పిటల్స్ వెన్నుముక నిపుణులు డా. పి. తేజో ఫణీంద్ర పర్యవేక్షణలో ఈ శిబిరం జరిగింది.

సర్పంచ్ రందే లక్ష్మీ సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా. ఫణీంద్ర మాట్లాడుతూ ు "సామర్థ్యం కంటే ఎక్కువ బరువులు మోయడం వల్ల వెన్నుముక సమస్యలు వస్తాయి. ఎముకలు బలంగా ఉండాలంటే కాల్షియం, పౌష్టికాహారం తీసుకోవడం, ప్రతి రోజు తగిన వ్యాయామం చేయడం అవసరం" అన్నారు. అలాగే చిన్న పిల్లల్లో వెన్నుపూస వంకర్లు సరిచేసే శస్త్రచికిత్సలు కూడా తమ ఆసుపత్రిలో చేస్తున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ సునీత మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డా. ఫణీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ జడ్జి బొమ్మిడి అప్పారావు మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబం నుండి నిపుణుడిగా ఎదిగి ప్రజలకు సేవలందిస్తున్న ఫణీంద్రను ప్రశంసించారు.

శిబిరాన్ని ఎంపిడిఓ రాజ్ మనోజ్, సూపరింటెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ఫణి సందర్శించారు. మొత్తం 140 మంది రోగులను పరీక్షించి, మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ఎముక సాంద్రత పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు.

# ఆర్టీసీ ఏరియా స్టేజ్ ను మరమ్మత్తులు చేయిస్తున్న పిఎసిఎస్ అధ్యక్షులు



**ఏలూరు నవంబర్ 4 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం బాపిరాజు గూడెం బస్టాండ్ లో రామచంద్రపురం స్టేజి వద్ద జేసీబీ తో విజయరాయి సహకార సంఘం అధ్యక్షులు బొప్పన సుధా మంగళవారం రిపేరు చేయించారు. ఈ కార్యక్రమంలో బాపిరాజు గూడెం సర్పంచ్ జోగి పెదపంటయ్య,తలకొండ జమలయ్య, దెందులూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు, కే రాజబాబు,నీటి సంఘం అధ్యక్షులు,పార్టీ నాయకులు బూతు కన్వీనర్లు ఇతర సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

